
# కథా - కమామీషూ

## శ్రీసుభా

కథ ఎప్పుడు పుట్టిందో – దాని వయసెంతో నిర్ధారించి చెప్పడం కష్టం అయిన పని అని విజ్ఞులంటారు. పోనీ, ఈ కథకు పుట్టినిల్లు ఎక్కడ అని వెదకబోతే అదీ ఓ పట్టాన తేలే విషయం అవదు. కానయితే కథ మెట్టని దేశం, అది విహరించని ప్రదేశం ఎక్కడా వుండదని మాత్రం ఖచ్చితంగా చెప్పవచ్చు. మనిషి మనుగడ చేసిన చోట, ఆ మనిషి తాలూకు మనసు వికశించిన చోటల్లా అది చిరం జీవే అయింది. ఇంకా చెప్పాలంటే పరమాత్మ–జడంగా వున్న పృథ్విని కదిలించి సృష్టి కార్యం చేపట్టడమే ఓ కథ అయితే, ఆయన తాలూకు వారసులమయిన మనం కథలల్లడం, ఆ కథలకు కరనేతల నగిషీలు అద్దడం కూడా చేస్తున్నాం. ఆ పైన ఉత్కంఠ కోసం వాటిని కంచికి పంపిస్తున్నాం. కానీ, కథలు కంచికి కాకుండా మంచివైపు మళ్లిస్తే ఎంత బావుంటుంది??

నాకు నవ్వొచ్చింది – నా ఆలోచనలకు! అసలు ఈ సింహావలోకనానికి కారణం ఆ వేళ అలవాటుగా మా ఇంట ఓ చిన్నపాటి సాహితీ సమావేశానికి రంగం సిద్ధం చేయడమే... నా గురుతుల్యులు, ఆప్తులు అయిన ఆనందరావుగారిని ఆహ్వానించి తెలుగు కథ గురించి మాట్లాడమన్నాను. ఆయన నలభై ఏళ్ళ క్రితం కలం పట్టి ఆణిముత్యాల్లాంటి కథలూ, నవరత్నాల్లాంటి నవలలూ వ్రాస్తూనే వున్నారు. వారి రచనలు ఆనాటి నుంచి ఈ నాటి వరకు తెలుగునాట ఇంటింటినీ అలరిస్తూనే వున్నాయి. అలాగే నేనీ విషయం చెవిని వేయగానే లక్ష్మీబాయిగారు సమావేశానికి తప్పక వస్తామని మాటిచ్చారు. ఆవిడ ఆధునిక కథల్లో, నవలల్లో విహరించడమే కాకుండా వాటి తాలూకు లోతుపాతుల్ని మధిస్తూన్న విమర్శకురాలు... కథకురాలూ కూడా! ఈ మధ్యనే కలం పట్టి లోకంలోని వాస్తవాలనూ, అవాస్తవాలనూ చూసి, చలించి – జనజీవన యానంలోని క్లిష్టతకు తట్టుకోలేక – నడిబజార్లో నడుస్తూంటే ఛౌరస్తాలు, చౌచౌరస్తాలు తప్ప నవజీవన బృందావనానికి నిశ్రేష్టుడై కలం ఝుళిపిస్తున్న యువకవి జనబంధు కథకుల గోష్టిలో పాలుపంచుకుంటానన్నాడు...

అరగంటలోపునే లక్ష్మీబాయిగారూ, జనబంధూ వచ్చారు. నా పిలుపును అందుకుని – మా కాలనీలోని సాహితీ పిపాసకులు, విద్యార్థులు, మొహమాటానికి మరికొందరూ వచ్చారు. అందరం డాబా మీదకు చేరాం... అరగంట గడిచింది.. సభకు



ముఖ్యులయిన ఆనందరావుగారు ఎంతకీ రాకపో వడంతో నేను ఆయనకు ఫోన్ చేసి – ఆయన రావడానికి మరికొంచెం ఆలస్యమవుతుందని తెలుసుకుని – కథకుల్ని తమ తమ కొత్తకథల్ని చదవడం ప్రారంభించమని చెప్పాను... ముందుగా మొదటిసారి కలం పట్టిన కాలేజీ విద్యార్థులు తమ తమ వచన కవితల్ని వినిపించారు.

అందరూ ఎవరు వ్రాసిన కథలు వాళ్లు చదివారు. ఆ తర్వాత తోటి రచయితల, శ్రోతల అభిప్రాయాలను విన్నాం... మాటల్లో పడి, ఆనాటి వెనకటితరం రచయితల్నీ, వారి వారి కథల్నీ మననం చేసుకున్నాం. కొన్ని కథలు జ్ఞాపకంలోకి రాగానే మా చుట్టూ వాతావరణంలో వెన్నెలల చల్లదనం, ఆహ్లాదతా చేరినట్టు అనిపించింది. తన తాలూకు వెలుగునీడల్ని, తప్పొప్పుల్నీ సమాజానికి – తను దాచిపెట్టుకునే అవకాశం యివ్వకుండా వాటిని యథాతథంగా చిత్రిస్తూ వచ్చిన కథలు గుర్తొచ్చి, ఆ తతంగంలో మా మనసులు కాసేపు కిందామీదా అయ్యాయి. ఇంకా చెప్పాలంటే, ఆ క్షణాన మేం అందరం తెలుగునాట వున్నా – ప్రపంచ విహంగం చేసినట్టు, చేస్తోన్నట్టు ఊగిసలాడిపోయాం!!




ఇంతలో మా గేటు ముందు ఆటో ఆగింది. అందులోంచి ఆనందరావుగారు దిగారు... నేను వెళ్ళి వారిని లోపలికి ఆహ్వానించాను. ఆనందరావుగారు తనతో తీసుకువచ్చిన ఇద్దరు యువకుల్ని వర్ధమాన రచయితలుగా మాకు పరిచయం చేశారు. ఒకాయన సిరిసిల్లాలో వుంటారుట.. మరోకాయనిది అనంతపురం. వారి పేర్లు అమృతమూర్తి, విశాలరావులు... ఆనందరావు అందరి వైపు చూసి "మీరందరూ నన్ను మన్నించాలి... ముఖ్యంగా వెంకట్రావుగారు. నా వల్ల కాలాతీతమయింది" అన్నారు.

"కలం పట్టినవారికి కాలాతీతం అనే మాట వర్తించదు. ఎందుకంటే ఆనందరావుగారు పాత మిలీనియమ్ నుంచి, వస్తూన్న కొత్త మిలీనియమ్‌లో కూడా మనకు మార్గదర్శకులే అవుతారు కాబట్టి..." అన్నాను నేను.

"వీరు తమ కథలు చదువుతారు. వీరిద్దరూ ఐదారేళ్ళుగా సాహితీ వ్యవసాయం చేస్తూన్న కృషీవలురులు... మంచి కథలు వ్రాశారు" అంటూ ఇద్దరి వైపు చూశారు.

అమృతమూర్తి తన కథ చదివాడు. కథ పేరు అగ్నిపర్వతం. నేటి సమాజాన్ని అతలాకుతలం చేస్తూన్న ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, వున్నవాడి జులుం వీటన్నిటిని చూసి తట్టుకోలేకపోతాడు, హీరో!! చుట్టూతా వున్న వ్యవస్థని మామూలు పద్ధతుల్లో సరిచేయలేమనీ – అందుకు కొంతమేర అస్త్ర, శస్త్ర ప్రయోగాలే శరణ్యమయ్యే రోజులు, ఇవి – అంటూ చెప్పే కథ!! మరో కథ విశాలరావుది. దాని పేరు, నవయుగం! అనాదిగా అడుగువాడు అడుగడుగునా, తరాలు మారుతున్నా అడిగేవాడుగానే ఎలా మిగిలిపోతూ వస్తున్నాడో, ఆర్ద్రతతో చెప్పిన కథ... కథానాయకుడూ మరో స్త్రీ పాత్రా విలువల గురించి చర్చించుకుంటారు. దేశ కాలపరిస్థితుల పేర వ్యక్తులు కలకాలం కిందవాడిని అష్టదిగ్బంధం చేయడం


మీ తల ఒక రాతిబండ కాదుకదా !
అన్ని కెమికల్ షాంపూలు
మీ తలకు పట్టిస్తే ఎలా ?



మృదువైన మీ చర్మాన్ని శిరోజాలని కెమికల్స్‌తో బాధించకండి. షాంపూలయినా, సాధారణ హెర్బల్ పౌడర్‌లయినా ఒకటే. అందుకే మీ శిరోజాలకు, చర్మ సంరక్షణకు కావాలి, సహజ వనమూలికల సద్గుణ సమ్మేళనం - ధరణి ఇందులో వుంది శ్రేష్ఠమైన సపిండస్ ట్రిపోలియాటిస్.

DHARANI FILM INDUSTRY
ప్రతి శుక్రవారము రా. గం. 7.00 లకు
ప్రతి సోమవారము మ. గం. 12.30 లకు
జెమిని టి.వి.లో ప్రసారం

రూ. 2 లక్షలు బంగారు బహుమతులు గెలుచుకోండి.
1-12-1997 నుండి 31-3-1998 వరకు

ధరణి
* హెర్బల్‌పౌడర్ * ఆర్గానిక్ పౌడర్
Mktg. Office : Dharani Forestry & Orchards Limited.
Secunderabad - 500 080, A.P. Ph: 040-7530175 Fax::040-7530693
గమనిక: కూపన్స్ లేని స్టాక్ కూడా మార్కెట్‌లో కలదు.
First Time in India FARM TO HOME Eco-Friendly Herbal Powder
PROGRES

తగదనీ, అది కూడదనీ – అలా జరిగినప్పుడు అతని స్వేసగతులు మార్చుకుని, ఆ ఊపిరి వేదనా తత్వం నుంచి ప్రతిఘటనకు అజ్యం పోస్తే, వ్యవస్థ చిన్నాభిన్నం అవక తప్పదని హెచ్చరించే కథ... బావుందని అందరూ మెచ్చుకున్నారు.

"పదేళ్ల నుంచీ మన తెలుగు కథ నాలుగు గోడల మధ్య జీవితాన్ని దాటి, సమాజ చిత్రణకు పెద్ద పీట వేస్తోంది... ఏ విధమైన అసమానతనైనా వేలెత్తి చూపుతోంది..."

"మౌలికమైన సమస్యల్ని వదిలేసి మనం లేని సమస్యల్ని పెద్దగా చిత్రించుకుని ఆవేశపడుతున్నాం. రాజీపడే మార్గాలున్నాయేమో అన్వేషించడం, వాటికి పరిష్కార మార్గాలు సూచించడం, అందుకు కథను, నవలను ఆలంబన చేసుకోవడం మంచి దని నా కనిపిస్తోంది..." జనబంధం అన్నాడు.

"అన్ని దారులూ మూసుకున్న తర్వాత – కాల హరణం అయినప్పుడు – ఇంతే" విశాలరావు ముభావంగా అన్నాడు.

ఆనందరావుగారు రెండు వాదనలూ విని చిన్నగా నవ్వి "మనవాళ్లు మానవుణ్ణి 'ఆలోచించే జంతువు' గా వర్ణిస్తూ వుంటారు. కానీ ఓ ప్రఖ్యాత తత్వ వేత్త మనిషిని 'సరిగ్గా ఆలోచించలేని జంతువు' అంటారు. తన భావాలకు ఇష్టాలకు సంతృప్తి కలిగే విధంగానే మనిషి ఆలోచిస్తాట్ట... దీనివల్లే సంఘంలో చీలికలు – చిన్నవిగా మొదలయి, పెద్దవి అయిపోతున్నాయి. అందుకే మన దేశం లోనూ, చాలా దేశాల్లోనూ 'వరల్డ్ యూనియన్' అనే స్వచ్ఛంద సంస్థలు వుదుతున్నాయి. మనుషుల మధ్య సామరస్యం కోసం దారులు చూపిస్తు న్నాయి. నేనూ నెమ్మదిగా అన్నాను... "వేల సంవత్సరాలు వెనక్కి వెళ్లి చూస్తే, మనకు వ్యక్తి గత ఆధ్యాత్మికానుభూతికి సంబంధించిన రంగంలో మాత్రమే మనం, మన ప్రాచీన స్వేచ్ఛనీ, సృజనా త్మకతనీ కాపాడుకున్నాం. పాశ్చాత్యదేశాల పాలనా, బానిసత్వం, ఎదటివాళ్లు మనల్ని ఎక్స్‌ప్లాయిడ్ చేయడం లాంటి కారణాలు చాలా వున్నాయి..."



హార్ట్ త్రాబ్ అక్షయ్‌ఖన్నాకు ఓ వింత అలవాటు వుంది. ఆడపిల్లల నడ్డిమీద గట్టిగా ఒక్కటిచ్చుకోవడం (అచ్చం 'హలో బ్రదర్' సినిమాలో నాగార్జు నలా) ఇప్పుడు ఆ ఆలవాటు లేదు లెండి. స్కూల్లో వున్నప్పుడు ఇలాంట చేష్టలు చేసేవాడు. లేకపోతే మాధురి కరిష్మా, పూజాభట్ లాంటి హీర యిన్లంతా ఒళ్ళు జాగ్రత్త పెట్టుకు తిరగాల్సి వచ్చేది.

"ఈ తరంవాళ్లమయిన మా ఉద్దేశాలు కూడా మీరు వినగల్గితే బావుంటుంది. మా ఉద్దేశంలో ఆచారాన్ని, శాస్త్రాన్ని మార్చుకోవచ్చు. ప్రతీ యుగా నికి ఓ శాస్త్రం వుంటుంది. మేం శాస్త్రాన్ని పూర్తిగా మార్చివేయాలనీ, ఒకే నిర్ణీత దిశ ద్వారా మార్చాలనీ పట్టుబట్టడం లేదు. జన సమ్మతం జన హితంగాని ఏ విధానం మేలు చేయదు" జనబంధు అన్నాడు.

"వారి మాటల్లో సత్యం ఒక్కటే కాదు... ఆవేదన వుంది. ఆలోచనా వుంది" అంటూ సమర్థించింది లక్ష్మీభాయి.

"అసలు ఈ దేశంలో మెజారిటీ జనం చదువు రాని వారు. పల్లెవాసులు. దూరంగా నెట్టివేయ బడ్డవారు. మైనారిటీ గొంతుకా, దాని అథారిటీకీ రోజులు చెల్లిపోయాయి... విప్లవం ఏదైనా మొద లయితే సౌత్ ఆఫ్రికాలో మాదిరే మన దేశంలోనూ జరగవచ్చు" విశాలరావు అన్నాడు.


ఆనందరావుగారు చిన్నగా నవ్వి, ఊపిరి తీసు కున్నారు... ఆ పైన, "విశాలరావుగారూ మీరు క్షమిస్తానంటే ఒక మాట... ఆవేశాలూ విప్లవాలూ ఆ మాటలు వినడానికి చాలా బావుంటాయి... టగ్ ఆఫ్ వార్ అనేది ఆట అనుకున్నప్పుడే బావుంటుంది... ఏదైనా అంతే! ఈ దేశం మీద గుత్తాధిపత్యం సంపాదించుకుందామనుకున్న వాళ్ళందరూ వాళ్ళు దేశీయులైనా, విదేశీయులైనా కాలక్రమాన తలలు వంచుకోవల్సి వచ్చింది. మన శక్తికి మించిన సత్యాలు కొన్ని వుంటాయి. అలాం టిది, తిరిగి అదే విధానాలకు, అవే పద్ధతులను ఎవరు తిరగదోడదామనుకున్నా వాళ్లకు నిరాశే మిగులుంది... ఇది నా వ్యక్తిగత అభిప్రాయం. నేను వెనకబడిన కులంలో పుట్టిన వాణ్ణి... అవ స్థలు పడ్డవాణ్ణి... కానీ నాకు సమాజ రక్షణ కరువయిందని నేను అబద్ధాలు చెప్పలేను. నిజం చెప్పాలంటే కొంతమంది అగ్రకులాలన్న వాళ్లల్లోనూ, చదువుకున్న మా కులం వాళ్ళల్లోనూ అజ్ఞానం సమపాళ్లలో వుండడం నేను చూశాను. అలాగే చదువు లేనివాళ్ళు – సమజం మీద అవగాహన లేనివాళ్ళ సంగతి... వాళ్లలో అజ్ఞానంతోపాటు అమాయకత్వం కూడా వుంటుంది. నిజం ఆలో చిస్తే ఒకనాడు కులం అంటే జాతి అని అర్థం... మన సమాజం వృత్తి సంఘం వంటిదని చెప్పకో వచ్చు. ఇది ఇప్పుడు మృగ్యం అయింది. కానీ ఇప్పుడు, ఈ శతాబ్దంలో కన్పిస్తున్న ఈ పద్ధతుల్ని, రీతుల్ని సనాతన ధర్మం ఏనాడూ సమర్థించ లేదు. ప్రోత్సహించలేదు... ఈనాటి పరిస్థితులకు కారణాలు వెదకనవసరం లేదు... మథనపడనవ సరమూ లేదు... ఎవరికి వారు గుండెల మీద చెయ్యి వేసుకుంటే ఆ గుండె చప్పుడే విన్పిస్తుంది, సత్యాన్ని!! అంతవరకు మన చుట్టూ వున్న చీకటికి, నిరాశకు, వంచనకు, రక్తపాతానికి, అన్నిటికీ మనం దరి సమిష్ఠి బాధ్యతా వుందని అనుకుందాం... సరేనా?"

"నాకు అర్థం కాలేదు" అన్నాడు ముభావంగా అమృతమూర్తి.

"రోగం ఒకటీ, మందు ఒకటీ అన్పిస్తోంది" అన్నాడు విశాలరావు.

"మన పంచేంద్రియాలను మనం సక్రమ మార్గంలో వినియోగించుకోగల్గితే – భువి మాట అటుంచండి, కనీసం మన దేశం స్వర్గధామం అవుతుందని నా నమ్మకం... సరేనా?" అన్నారు ఆనందరావు, గంభీరంగా.

మా మధ్య కొందరిలో తన్మయత్వం, మరికొం దరిలో అసంతృప్తీ రాజ్యం చేశాయి. తరువాత ఆనందరావుగారు తుది పలుకులతో నా వందన సమర్పణతో గోష్ఠి ముగిసింది... అందరం లేచాం... వెళ్ళే ముందు ఆనందరావుగారు "రేపు మీరోసారి మా ఇంటికి రాగలరా వెంకట్రావుగారూ" అని అడిగారు నన్ను.



"అయ్యో... మీరు ఆజ్ఞాపిస్తే చాలు... తప్పకుండా వస్తాను."

"అయితే కారణం ఏమిటని అడగవేం మిత్రమా?"

"దేనికయినా సమయమూ, సందర్భమూ వుంటాయని మీరేగా నేర్పింది..." అన్నాను.

ఆనందరావుగారు నవ్వేసి – నా భుజం తట్టారు.

xxx

నేను ఆనందరావుగారింటికి వెళ్ళాను. ఆయన నన్ను సాదరంగా ఆహ్వానించి, కూర్చోబెట్టి నెమ్మదిగా నన్ను మాటల్లో పెట్టి, ఆ తర్వాత తన మనసులో మాట చెప్పారు. అది మాట కాదు. ఒక విశేష వార్త. కళారంగానికి ముఖ్యంగా తెలుగు సాహిత్యాన్ని, కథనూ విశ్వవాకిట నిలబెట్టడానికి ప్రభుత్వం చేపట్టిన ఓ గొప్ప కార్యక్రమం. తమ ప్రాంతీయ పార్టీ ఇరవై ఐదేళ్లు పాలక పీఠం మీద ఏ ఒడిదుడుకుల పాలా పడకుండా నిలబడినందుకు ఉప్పొంగి ప్రజలకు ఈ విధంగా కృతజ్ఞతలు చెప్పకుంటోందిట... అందులో భాగంగా కళారంగం, సాహితీ రంగాల్లో ప్రఖ్యాతుల్ని సన్మానించడం. మరీ ముఖ్యంగా 'తెలుగు కథా వికాసం' పేరన ఓ వంద తెలుగు కథల్ని – మంచివి గుర్తించి వాటిని ఇతర దేశవిదేశీ భాషల్లోకి తీసుకువెళ్ళడం... అందుకోసం ఆనందరావుగారిని అధ్యక్షులుగా నియమించి ఓ కమిటీకి రూపకల్పన చేశారుట! అందులో విజయవాడ అనంతపురంలో వున్న ఇద్దరు సాహితీవేత్తలతోపాటు నన్ను కూడా ఓ మెంబరుగా నియమించారుట... మా పేర్లను ప్రతిపాదించిందీ, ప్రభుత్వాన్ని తల ఊపేటట్టు చేసిందీ ఆనందరావుగారేనట.. ఆయన అన్నీ చెప్పి, ఓసారి అటూ ఇటూ చూసి,

"మనం, ఈ బృహత్ కార్యక్రమాన్ని ఏ ఒడిదుడుకులూ లేకుండా చేపట్టాలి. నేను మీ సహాయ సహకారాలు అర్థిస్తున్నాను" అన్నారు. నేను తల ఊపి

"మీరు కోరితే ఏ పనైనా చేయడానికి నేను సిద్ధం... మీరు ఇంతలా అడగాలా," అన్నాను.

ఆనందరావుగారు నవ్వేసి, ఆ తర్వాత కార్యరంగం ఎలా సిద్ధం చేసుకోవాలో, చేతిలో వున్న రెండు నెలల కాలాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలో చెప్పి,

"చూడండి... సన్మానించబోయే ప్రముఖుల పేర్లు కొన్ని గుర్తున్నవి వ్రాశాను. నే నే మహానుభావుణ్ణయినా మర్చిపోతే చెప్పండి" అంటూ ఓ కాగితం నాకు అందించారు.

"మన పని పండితులతో మొదలుపెట్టి – కథకులతో ముగిద్దాం.. ఒక విధంగా తెలుగునాట పండితుల్ని వల వేసి పట్టుకోవడం తేలిక ... ఎందుకంటే – వాళ్లు అల్పసంఖ్యాకులు... సమస్యల్లా కథకులతోనూ, కథలతోనే..."



**పావురాయి**

'కిహర్' అనే హిందీ సినిమాలో 'జంగ్లీ కబూతర్' అనే పాటకు రెండు పావురాల కాళ్ళను కట్టేసి, చివరకు వాటిని ఎగురవేశారు. ఈ దృశ్యాన్ని చూసిన మనేక గాంధీ ఆ సినిమా నిర్మాత మీద ఓ కేసు వేశారు. దాంతో పావురాయి ఎగరక, నేను ఎగురుతానా అంటూ ఆ సినిమా నిర్మాత ఎగిరెగిరిపడుతున్నాడు.

"నిజమే"

"మీరు గొప్ప కథలని వెదకడం మొదలుపెట్టి విశ్లేషణ కూడా చేసి వుంచుకోండి. ఆ తర్వాత నలుగురం కూర్చుని నిగ్గుతేలుద్దాం..."

"మనకు ప్రభుత్వం ఏర్పరచిన చట్రం చిన్నది. ఈ పాతికేళ్లలో మన తెలుగు కథ – పొడుగు, ఎత్తు, వెడల్పులతో తన వైశాల్యాన్ని బాగా పెంచుకుంటూ పోయింది... వేళ్ల మీద లెక్కించడానికి వీల్లేనంతమంది కథకులు మనకున్నరు.."

"నాకు తెలుసు, వెంకట్రావుగారూ... మన తెలుగు కథకి కొలమానాలే కాదు, వయసూ, వ్యక్తిత్వం కూడా పెరిగింది... కానీ..." ఆనందరావుగారు ఆగిపోయారు.

"కానీ – అంటే సార్?"

"మన రచయితలే బక్కగా, ఇరుకుగా ఏకాకులయి పోతున్నారని నా బాధ... ఈ పరిణామాలు వారి వారి కథల మీద ప్రభావం చూపిస్తున్నాయని బెంగ... అర్థమయిందనుకుంటన్ను... మీకు.."

"అంటే మీ అనుమానం..."

రాజకీయాలు అని అనలేనుగానీ – ఈనాటి మన సాహితీ దర్పణం పూర్వమంత స్వచ్ఛంగా లేదు... ఎందుకంటే మన రచయితలు ఇజాలవారిగా, ప్రాంతాలవారిగా, జిల్లాలవారీగా వేరువేరు కుంపట్లు పెట్టుకుంటున్నారు... ఇక మాండలీకాల ఉధృతం, ఆ ఝుంఝూమారుతం చెప్పనే వద్దు... ఒక ప్రాంతం నుంచి వచ్చే కథ మరో ప్రాంతం వాడికి కొత్త చేస్తోంది. సంభాషణల వరకూ మాండలీకాల ఉపయోగం మెచ్చుకోతగ్గదే... కానీ కథ నడక మొత్తం అదే పద్ధతిలో పోతే తెలుగుతనానికి దెబ్బ తగిలే అవకాశాలు ఎక్కువ. భాషకు మూలమయిన ప్రామాణికతకు ఏనాడూ ప్రమాదంలో పడకూడదు. ప్రతీ భాషకూ ఓ ప్రామాణికత వుంటుంది... అదే భాషకు ప్రాణం.. దాన్ని మనం కాపాడుతూ వుండాలి... రచయితలకు ఆ స్పృహ అవసరం..."

ఆ తర్వాత ఇద్దరం జరగబోయే వేడుకల గురించి మాట్లాడుకున్నాం. ఆఖరిగా నేను శెలవు తీసుకుని ఇంటికి బయలుదేరుతూంటే ఆనందరావుగారు నాకు వీడ్కోలు చెబుతూ అన్నారు "ఎవరో ఏదో అంటారనీ, మన గురించి గుసగుసలు విన్పిస్తాయనీ మీరు భయపడద్దు... ఏ సంస్థలయినా, సంఘాలయినా మన మీద నిందలు వేసినా ఆకాశరామన్న ఉత్తరాలు వ్రాసినా వెనకడుగు వేయద్దు... ఎందుకంటే మనం గొప్ప అనైక్యవాదులం... చేసిన పన్లకు వంక పెట్టి జరిగిన దానిని ఈనగాచి నక్కల పాల్జేసిన చందాన ప్రవర్తించగల నేర్పరులం... పిట్టపోరులు పెట్టుకుని మృష్టాన్నాన్ని పిల్లుల వరం చేయడంలో సిద్ధహస్తులం... జాగ్రత్తగా కార్యరంగంలోకి దుమకండి... సరేనా?" అన్నారు.

– మిగతా వచ్చేవారం

